మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం | 16 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 8


## బీఆర్ఎస్ లో చేరిన మహదేవపూర్ గ్రామ నాయకులు



**బీబీనగర్ :** మండలంలోని మహాదేవపూర్ గ్రామానికి చెందిన ఆరవ వార్డు సభ్యుడు మునిగల్ల సంజీవతో పాటు పలు పార్టీలకు చెందిన నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. చేరిన వారిలో మునిగాల గోపయ్య, మునిగాల నర్సింహా, మునిగాల గంగయ్య, మునిగాల జగన్, మూల వేణు గౌడ్, మునిగాల స్వామి, మునిగాల లింగస్వామి, మునిగాల శివ ప్రసాద్, మునిగాల భాను, మునిగాల అనిల్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఆకుల ప్రభాకర్, గ్రామ సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్, దేవాలయ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు దండెం వెంకటేష్, వార్డ్ సభ్యులు వెంగళ భాస్కర్ రెడ్డి, గాండ్ల అశోక్, మునిగాల మధు, గ్రామ సీనియర్ నాయకులు మూల స్వామి, గోపాల్, మునిగాల రమేష్, యువజన నాయకులు సప్పిడి సంతోష్ కుమార్, వెంగళ భాను ప్రకాష్ రెడ్డి, ఆకుల సాయికుమార్, బీఆర్ఎస్వీ మండల నాయకులు పచ్చిమట్ల వంశీ గౌడ్, మునిగాల ప్రసాద్, ఆకుల అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు.. బేఖాతర్..?

- మున్సిపల్ చట్టానికి తూట్లు పొడుస్తున్న వైనం
- సెట్ బ్యాక్ లేకుండానే అక్రమ నిర్మాణాలు
- మాముళ్ల మత్తులో టౌన్ ప్లానింగ్ సిబ్బందంటు ఆరోపణలు
- ఇంత జరుగుతున్న చోద్యం చూస్తున్న అధికారులు
- బహిరంగంగానే రోడ్డుపై కట్టడాలు చేపడుతున్న అక్రమార్కులు



**సూర్యాపేట సెప్టెంబర్ 15 మనం ప్రతినిధిః**

జిల్లా కేంద్రంలో రోజురోజుకు నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలు పెరుగిపోతున్నాయి.... దీనికి కారణం అధికారుల చేతివాటమనే బహిరంగంగానే విమర్శలు వినిపిస్తున్నాయి...... విషయంలోకి వెళితే.... రాష్ట్ర ప్రభుత్వం ఇటివల అమలులోకి తీసుకోచ్చిన నూతన మున్సిపల్ చట్టం ప్రకారం ఇండ్ల, కమర్షియల్ నిర్మాణం చేపట్టేవారికి... అవేవి నిబంధనలు పట్టవన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.... ముఖ్యంగా సూర్యాపేట జిల్లాగా ఏర్పడిన నాటి నుండి అక్రమ కట్టడాలు విచ్చలవిడిగా నిర్మాణాలు జరుగుతున్నాయి.... పట్టణ కేంద్రంలో పలు చోట్ల ఈ నిబంధనలను పాతరేస్తున్నారు...... ఇందులో భాగంగా స్థానిక బొడ్రాయి బజార్ నుండి పూల సెంటర్‌కు వెళ్లే మార్గంలో సెట్ బ్యాక్ లేకుండానే ఒక యజమాని కమర్షియల్ దుకాణనిర్మాణానికి శ్రీకారం చుట్టాడు..... మున్సిపల్ మాస్టర్ ప్లాన్ రోడ్డు ప్రకారం 40 ఫీట్లు ఉండవల్సిన రోడ్డును ఈ యజమాని అక్రమ నిర్మాణంతో అదికాస్త ప్రభుత్వ రోడ్డును అక్రమించి సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాన్ని చేపట్టడం అక్కడి కాలనీ వాసులలో చర్చనీయాంశంగా మారింది..... నిత్యం జనసంచారం జరిగే రోడ్డునే కొంత భాగం ...



2లో...

## తెలంగాణలో అధికారం కాంగ్రెస్ దే

- ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాలు గెలుస్తాం
- హుజూర్‌నగర్–కోదాడలో 50వేల మెజార్టీ సాధిస్తాం
- నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హుజూర్‌నగర్,సెప్టెంబర్15,మనంన్యూస్ః** వచ్చే అంసెబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ 70స్థానాలకు పైగా గెలిచి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో కామిశెట్టి రంగయ్యనగర్‌లో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నూతనంగా నిర్మించుకున్న ఇంటిలో గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని పార్టీ కుటుంబసభ్యులకు, అభిమానులకు భోజనాలు ఏర్పాటు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన

2లో...

## డెంగ్యూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలి

- దోమల నివారణ కొరకు ప్రయత్నం చేయాలి
- నల్గొండ జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్



**నల్గొండ, సెప్టెంబర్ 15( మనం ప్రతినిధి ):** దోమల నివారణకు యాంటి లార్వా, ఫాగింగ్, డ్రైనేజీ కాలువల శుభ్రం, నీటి నిలువ లేకుండా చూడడం, ఇతర పారిశుధ్య చర్యలు చేయడానికి మునిసిపల్, పంచాయితీ, మలేరియా సిబ్బంది కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఉదయాధిత్య భవన్ లో వైద్య, ఆరోగ్య శాఖ డాక్టర్లు, ఎంపిడిఓ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు %ూఎజ% లు, బస్తీ దవాఖానల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసేందుకు వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు, డెంగీ కేసులు నమోదవుతుండటంతో వైద్యాధికారులు అప్రమత్తమతంగా ఉండాలన్నారు. సీజనల్ వ్యాధిగ్రస్తులకు అవసరమైన చికిత్స అందించడం తో పాటు, వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు పారిశుధ్య చర్యలను ముమ్మరం చేయాలని అన్నారు. అన్ని జిల్లాలలో, బస్తీ దవాఖానల్లో డెంగీ నిర్ధారణ పరీక్షలు చేసేందుకు వైద్యశాఖ ఇప్పటికే కిట్లను సిద్ధం చేసింది. డెంగీ కేసులు నమోదైన ప్రాంతాల్లో వైద్య అధికారులు ఫీవర్ సర్వే చేయడం, దోమల నివారణకు ఎంటమాలజీ విభాగంతో పాటు మునిసిపల్, పంచాయతీ సిబ్బందితో కలిసి యాంటి లార్వా, ఫాగింగ్, డ్రైడే వంటి కార్యక్రమాలు చేపట్టలన్నరు. డెంగ్యూ కేసుల వివరాలను మండలాల వారీగా అడిగి తెలుసుకున్నారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు, ఎంపిఓలు, డాక్టర్లు, ఎంపీపీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులతో మండల స్థాయి సమావేశములు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో దోమల నివారణకు డిపిఓ, మున్సిపల్ కమిషనర్లు తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద మహిళలకు మాస్టర్ చెకప్ లో భాగంగా ఎనిమిది రకాల టెస్టులను చేసి రిపోర్టులను అందజేయాలని ఆయన తెలిపారు. ఆరోగ్య మహిళా కార్యక్రమానికి మహిళా ఆయుష్ డాక్టర్లు, స్టాఫ్ నర్సుల ను, మెడికల్ కళాశాల మహిళా డాక్టర్లు, ఉమెన్ మెడికల్ స్టూడెంట్ లకు విధులు కేటాయించాలని ఆయన ఆదేశించారు. మహిళా మెడికల్ క్యాంపులకు క్షేత్రస్థాయిలో ఏపీఎంలు, సీసీలు...

2లో...

# తెలంగాణలో అధికారం కాంగ్రెస్ దే

(మొదటిపేజీ తరువాయి)

బహిరంగసభ సమావేశంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పార్టీ ముఖ్యనాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.... హుజూర్‌నగర్– కోదాడ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేలల అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో, ప్రజల కోరిక మేరకు హుజూర్‌నగర్‌లో సొంత ఇంటినిర్మాణం చేసుకున్నానన్నారు. 30ఎళ్ళ నా రాజకీయ జీవితంలో 6సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపీగా పనిచేశానని అవినీతి మచ్చలేని నాయకుడిగా ప్రజలలో గుర్తింపు పొందానన్నారు. తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం అవినీతి మయంగా మారిందని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, దళిత ముఖ్యమంత్రి, దళితులకు, గిరిజనులకు 3ఎకరాల భూపంపిణి, ముస్లీం మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్లు, నిరుద్యోగ భతి, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఏ ఒక్కటి అమలు చేయకుండా అబద్ధపు మాటలతో ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రతిపక్షాలపై, ప్రశ్నించే వారిపై అక్రమంగా కేసులు బణాయిస్తున్నారన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు, అటవి భూముల అక్రమణలు, కమిషన్లతో అక్రమంగా సంపాదించి డబ్బుతో మళ్ళీ గెలవాలని చూస్తున్నారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఈ ఎన్నికలలో తగిన గుణపాఠం చెపుతాం న్నారు. ఎమ్మెల్యేలు, ప్రభుత్వంపై ప్రజలకున్న వ్యతిరేఖతే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తుందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 70స్థానాలకు పైగా గెలిచి తెలంగాణలో అధికారంలోకి వస్తుందన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12స్థానాలు కాంగ్రెస్ గెలుస్తుందని హుజూర్‌నగర్‌లో నేను, కోదాడలో నా సతీమణి ఉత్తమ్‌పద్మావతి 50వేల మెజార్టీతో గెలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, డీసీసీబీ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, సాముల శివారెడ్డి, సాముల జైపాల్‌రెడ్డి, దొండపాటి అప్పిరెడ్డి, భూక్య మంజూనాయక్, మోతీలాల్‌నాయక్, గోపాలనాయక్, సుబ్బారావు, బాచిమంచి గిరిబాబు, గల్లా వెంకటేశ్వర్లు, సుంకరి శివరాం, కుక్కడపు మహేష్, కోలపూడి యోహాన్, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**ఉత్తమ్ సమక్షంలో చేరికలు....** ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదెర్ల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో వివిధ మండలాలకు చెందిన ముఖ్యనాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారందరికి కండువాలు కప్పి ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని శాలువ, గజమాలతో ఘనంగా సత్కరించారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనది



**హుజూర్‌నగర్, సెప్టెంబర్15,మనంన్యూస్:** సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాధాదుర్గ అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యతిపతిరావులు ముఖ్యఅతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని విద్యార్థులను అత్యున్నత శిఖరాలకు చేర్చేవారు ఉపాధ్యాయులేనన్నారు. అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయులందరినీ శాలువా, మెమెంటోలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేముల శ్రీనివాస్, బేబిరాణి, వాసిరెడ్డి, అన్నపూర్ణ, వెంకటేశ్వర్‌రావు, జయమ్మ, పతంజలి శాస్త్రీ బానోతు సైదానాయక్, షమీం, వెంకటేశ్వర్లు, లక్ష్మీ, భవాని, సరిత, కవిత, సీఆర్పీ సైదులుచారి, నాగ, లత, సత్యనారాయణ, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపులో కీలకపాత్ర పోషించనున్న సోషల్ మీడియా



**తుంగతుర్తి సెప్టెంబర్ 15 మనం న్యూస్:** రాబోయే ఎన్నికల్లో తుంగతుర్తిలో ఎగిరేది కాంగ్రెస్ జెండానేనని దీనికి సోషల్‌మీడియానే వేదిక కానుందని నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామ్మడుగు నవీన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి నివాసంలో మీడియా సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా, పార్టీ ప్రవేశ పెట్టే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యచరణ చేపడుతున్నట్లు తెలిపారు. ఇక్కడి నుండి ఎవరు కాంగ్రెస్ నుండి అభ్యర్థి పోటీ చేసిన గెలుపే లక్ష్యంగా పని చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు కొత్తపల్లి ఉపేందర్, కొలిపాక సాయి, హరీష్, మహేష్, జయంత్, రవి, సైదులు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ స్వచ్ఛత లీగ్‌పై అవగాహన కార్యక్రమం




**హుజూర్‌నగర్,సెప్టెంబర్15,మనంన్యూస్:** ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 2వరకు పారిశుద్ధ్యం పైన, తడిపొడి చెత్తను వేరు చేయడం, హోం కంపోస్ట్ తయారీపైన పట్టణంలోని విద్యాసంస్థలలో విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. పట్టణం నుండి వాలంటీర్స్‌గా రిజిస్టర్ అయిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థినీవిద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల వారి సహాయసహకారాలతో క్లీనింగ్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మున్సిపల్ చైర్మన్ ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినీవిద్యార్థులకు, ఉపాధ్యాయులకు తడిచెత్త, పొడి, హానికరమైన చెత్తను వేరు చేయుట పైన, హోం కంపోస్ట్ తయారీపై ప్రయోగాత్మక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా పాఠాలు బోధించే ఉపాధ్యాయులకు సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను నిర్మూలించుటలో ప్రజలను చైతన్యవంతం చేయాలని 21వ వార్డు కౌన్సిలర్ గాయత్రిభాస్కర్ జూట్ బ్యాగులు బహూకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, పర్యావరణ ఇంజనీర్ రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## నిబంధనలు..... బేఖతరు....?

(మొదటిపేజీ తరువాయి)

అక్రమించి మున్సిపల్ అధికారులు ఇచ్చిన అనుమతికి విరుద్ధంగా.... యథేచ్ఛగా నిర్మాణం కొనసాగిస్తున్నాడు..... అసలు అనుమతి ఒకరకంగా ఉంటే మరోలా కట్టడానికి దుకాణ దారులు ప్రయత్నిస్తున్నారు..... పట్టణంలో అక్రమ నిర్మాణాలు ఎక్కడ జరుగకుండా చూడాల్సిన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది మాముళ్ల మత్తులో ఊగిసలాడుతున్నారంటు విమర్శలు గుప్పుమంటున్నాయి....... సదరు నిర్మాణ దారులు పైకం ఒప్పజెబితే అటువైపు సంబంధిత అధికారులు కన్నెత్తైన చూడకపోవడం గమనార్హం...... దీంతో ఇష్టానుసారంగా నిబంధనలను తుంగలో తొక్కి కట్టడాలను చేపడుతున్నారు.... దీంతో పాటు జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాల ఎదురుగా కూడా అదే రీతిలో నిర్మాణ ం చేపడుతున్న ప్రాంతంలో 40 ఫీట్లు రోడ్డు ఉండాల్సి ఉండగా సదరు నిర్మాణ దారుడు అక్రమ కట్టడంతో అదికాస్త 20 ఫీట్లకు చేరుకోవడం కొసమెరుపు..... ఇదంతా మున్సిపల్ అధికారులకు తెలిసే జరుగుతుందని, ఆ ప్రాంత వాసులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.... లేకుంటే యథేశ్చగా కళ్లముందు ఇలాంటి అక్రమ కట్టడాలకు పాల్పడుతున్న మున్సిపల్ ఉన్నత అధికారులు మాత్రం పట్టిపట్టనట్లుగా వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలకు తావిస్తుంది..... ఇదేమని కొందరు ప్రశ్నిస్తే తాము అధికార పార్టీకి చెందిన నాయకులమని బెదిరింపులకు సైతం దిగుతున్న సందర్భాలు లేకపోలేదు...... ఇదే నిరుపేదలు ఇంటి నిర్మాణం చేపడితే, ఇంచుజాగ ముందుకు జరిగిన ఆగమేఘాలమీద అక్కడి చేరుకుని ముందుకు జ రిగిన స్థలాన్ని కూల్చివేసే అధికారులు, బడాబాబులు అంగబలం, అర్థబలంతో, రాజకీయ అండతో అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే అధికారులు మాత్రం చోద్యం చూస్తుండ టం దేనికి సంకేతమనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి...... ఇప్పటికైన మున్సిపల్ ఉన్నతాధికారులు జిల్లా కేంద్రంలో పలు చోట్ల జరుగుతున్న అక్రమ నిర్మాణాలను కూకటివేళ్లతో కూల్చివేస్తారో, లేక రెండు రోజులు హడావుడిచేసి వదిలేస్తారో వేచి చూడాలి మరి.......

## నిబంధనలను అధికమిస్తే కఠిన చర్యలు: కమీషనర్



మున్సిపాలిటీలో ఇండ్లు, దుకణాల నిర్మాణాల పనులు మున్సిపల్ నిబంధనల ప్రకారమే చేపట్టాలని, అలా కాకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలను చేబడితే చట్టపరమైన చర్యలను తీసుకుంటామని మున్సిపల్ కమీషనర్ రావ నాంజులరెడ్డి తెలిపారు. ఇప్పటికే జిల్లా కేంద్రంలో కొన్ని చోట్ల అక్రమ నిర్మాణాలను గుర్తించి టౌన్ ప్లానింగ్ ఆధ్వర్యంలో నోటీసులు పంపడం జరిగిందని, అదే విధంగా అధికారులతో అక్రమ నిర్మాణాలను గుర్తించేందుకు స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల దృష్టికి అక్రమ కట్టడాల పై నేరుగా పిర్యాధుతో పాటు ఆన్‌లైన్‌లో కూడా పిర్యాధు చేయవచ్చునని, దీనికి సంబంధించి టాస్క్‌ఫోర్స్ కమిటీకి పంపుతామని, దీంతో వారి పర్యవేక్షణలో అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం జరుగుతుందని, అలా జరుగకుండా భవంతులు నిర్మించుకునేవారు తప్పకుండా నిబంధనలు పాటించాలని, లేని పక్షంలో భవిష్యత్‌లో సమస్యలను ఎదుర్కోనాల్సి వస్తుందని స్పష్టం చేశారు. అక్రమ వసుళ్లకు పాల్పడినట్లు నిర్థారణ అయితే సిబ్బందిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు.

## డెంగ్యూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలి

(మొదటిపేజీ తరువాయి)

అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి మహిళలను మహిళా ఆరోగ్య మెడికల్ క్యాంపులకు తరలించి వైద్య చికిత్సలు చేయడానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన ఆదేశించారు. విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదన కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, %ఐవీ ఓ నూ% డా . కొండల్ రావు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. లచ్చు, డి.సి.హెచ్.ఎస్ డా.మాత్య, మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డా.రాజ కుమారి, జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిపిఓ విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శోభయాత్రను ట్యాంక్ బండ్‌లోనే చేపట్టి తీరుతాం: సంకినేని

**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 15 మనం న్యూస్:** వినాయక చవితిలో భాగంగా నవరాత్రులను ఎంతో పవిత్రంగా నిర్వహించిన భక్తులు విగ్రహాలను సమీపంలో ఉన్న చెరువు, కుంటలలో నిమజ్జనం చేయడం మొదటి నుండి వస్తున్న అనవాయితి అని బిజెపి రాష్ట్ర ఉపాధ్యాక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావు అన్నారు. శుక్రవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...... సూర్యాపేటలో కూడా మొదటి నుండి వినాయకుని నిమజ్జనవేడుకలు సద్దల చెరువులోనే చేయడం జరుగుతుందని, ఇప్పుడు మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఇక్కడ విగ్రహాలను నిమజ్జనం చేయకూడదని హుకూం జారీ చేస్తున్నారని బిజెపి తప్పకుండా ఈ ప్రాంతంలోనే నిమజ్జన వేడుకలను నిర్వహించి తీరుతుందని స్పష్టం చేశారు. హిందువులు ఎంతో పవిత్రంగా జరుపుకునే ఈ పండుగకు అడ్డు చెప్పె మంత్రి జగదీష్‌రెడ్డి మసీద్, చర్చిలకు వెళ్లి అక్కడ ప్రార్థనలు ఎలా చేయాలో చెప్పే దమ్ముందాఅని సవాలు విసిరారు. ముసి కెనాల్ పై అక్రమకట్టడాలు మంత్రి అనుచరులు నిర్మిస్తుంటే చూసి చూడనట్లు కలెక్టర్ వ్యవహరిస్తున్నారని, మంత్రి చెప్పిందే తడవుగా అధికారులు పూర్వం మంత్రి అనుచరులు



చేపట్టిన అక్రమ కట్టడాలను నేడు కూల్చివేసి అక్కడ బిటి రోడ్డును నిర్మిస్తున్నారని, మంత్రి ఎవరి వద్దనుండి అనుమతి తీసుకుని రోడ్డు నిర్మాణం చేపట్టడాని విమర్శించారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్‌ను 2018లో తీసుకుని వస్తే అప్పుడు సిఎం కేసిఆర్ ఆ పథకాన్ని పట్టించుకోకుండా ఇప్పుడు ఆ పథకాన్నే ప్రజలకు అందిస్తున్నారని, పైగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే డిజిటల్ కార్డును సైతం మార్చి తన ప్రభుత్వం ఇస్తున్నట్లుగా ప్రజలను బురిడి కొట్టిస్తున్నారని, లోగో మార్ఫింగ్ క్రిమినల్ కేసు కిందకు వస్తుందని, ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళాతనని చెప్పారు. దామోదర్‌రెడ్డి వద్ద నున్న దండుపాళ్యామే ఇప్పుడు మంత్రి జగదీష్‌రెడ్డి వద్దనున్నారని, అక్కడి నుండి రెండు అంకెలుగా ఇచ్చిన వారు మంత్రి వద్దకు రాగానే నాలుగు అంకెలుగా వారి ప్రజలను పీడిస్తున్నారని అన్నారు. మినీ ట్యాంక్ బండ్‌లోనే నిమజ్జన వేడుకలను నిర్వహించి తీరుతామని దమ్మ్ముంటే ఆపాలని సవాలు విసిరారు. రాబోయే ఎన్నికల్లో 50 వేల ఓట్ల మేజారీటితో భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కార్నాటి కిషన్, అబిద్, కార్తిక్‌రెడ్డి, ధనుంజయ్‌గౌడ్, శశిధర్, చల్లమల్ల నర్సింహ తదితరుఉలు పాల్గోన్నారు.

# న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన

**హుజూర్‌నగర్,సెప్టెంబర్15,మనంన్యూస్:** కృష్టాజిల్లా నందిగా రూరల్ సీఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నందిగామలో న్యాయవాధిగా పనిచేస్తున్న కోట రాజు పట్ల నందిగామ రూరల్ సీఐ నడ్డిరోడ్డుపై దురుసుగా ప్రవర్తించి అతని కాలర్ పట్టుకుని లాగి భౌతిక దాడికి పాల్పడిన సీఐ చర్యను నిరసిస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ..... గౌరవప్రదమైన న్యాయవాది పట్ల దురుసుగా ప్రవర్తించడం, చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని భౌతిక దాడికి పాల్పడటం దారుణమైన విషయమన్నారు. అతనిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం న్యాయవాదుల రక్షణచట్టాన్ని రూపొందించిన



వెంటనే అమలు పరచాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. హుజూర్‌నగర్ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్న జిల్లా ప్రధానన్యాయమూర్తి రాజ గోపాల్, సీనియర్ సివిల్ జడ్జి శ్యామ్‌కుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతిప్రసాద్‌లకు తీర్మాణ పత్రం అందజేవారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాస్‌రావు, నట్టే సత్యనారాయణ, చల్లా కృష్ణయ్య, చనగాని యాదగిరి, వట్టికూటి అంజయ్య, రమణారెడ్డి, మీసాల అంజయ్య, రాఘవరావు, సురేష్, వెంకయ్య, శ్రీనివాస్‌రావు, గోపినాథ్, హుస్సేన్, వీరయ్య, రామలక్ష్మారెడ్డి, రాముడు, శంకర్‌నాయక్, శ్రీనునాయక్, నరేష్ పాల్గొన్నారు.

## మట్టి గణపతి విగ్రహాల పంపిణి



**పెన్ పహాడ్ సెప్టెంబర్ 15 మనం న్యూస్:** మండల కేంద్రంలో శుక్రవారం తూముల జగదీషరావు జ్ఞాపకార్థం 4 ఫీట్లు ఎత్తుగల 30 మట్టి విగ్రహాలను ఆయన కూమారుడు తూముల సాయి ప్రసాద్ మోక్షితులు పంపిణి చేశారు. వీటి విలువ సూమారు రూ. 4లక్షల వ్యయంతో తయారు చేసి ఉత్సవ కమిటీ సభ్యులకు అందించడం జరిగిందని దాతలు తెలిపారు. పర్యవరణాన్ని కాపాడేందుకే మట్టి విగ్రహాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరహరి, నాగరాజు, వినోద్, భాస్కర్, జాను తదితరులు పాల్గోనారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు విజయవంతం చేయాలి

**హుజూర్‌నగర్,సెప్టెంబర్15,మనంన్యూస్:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 75వ వారోత్సవాల సందర్భంగా సీపీఎం పార్టీ చింతలపాలెంలో నిర్వహించే బహిరంగ సభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ నాయకులు మాజీ ఎమ్మేల్యే జూలకంటి రంగారెడ్డి, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా విచ్చేస్తున్న సందర్భంగా బహిరంగసభను పార్టీ, ప్రజాసంఘాల వారు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సందర్భంగా, ప్రజా పోరాటాలలో అమరులైన అమరవీరులకు నివాళులర్పించుటకు జరిగే సభను జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు నాగారపు పాండు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, పల్లె



వెంకట్‌రెడ్డి, వట్టెపు సైదులు, మండల కార్యదర్శి పోషనబోయిన హుస్సేన్, సీఐటీయూ జిల్లా ఉపాద్యక్షులు శీలం శ్రీను, తంగిళ్ళ వెంకటచంద్ర, ముఖ్యనాయకులు తుమ్మకొమ్ము యోన, జక్కుల వెంకటేశ్వర్లు, చిన్న వీరమల్లు, చింతకుంట్ల వీరయ్య, తురక వీరయ్య, చింతకాయల పర్వతాలు, చందాల భిక్షం, పిన్నపురెడ్డి వెంకట్‌రెడ్డి, సాంబయ్య, వీరబాబు, లక్ష్మీనర్సింహ, వెంకటనారాయణ, రేపాకుల వీరస్వామి పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి: ఎస్సై



**తుంగతుర్తి 15 సెప్టెంబర్ మనం న్యూస్:** ఈ నెల 18న జరిగే వినాయక చవితి ఉత్సవాలను మండల వ్యాప్తంగా ప్రశాంతమైన వాతరవణంలో నిర్వహించుకోవాలని స్థానిక ఎస్సై ప్రవీణ్‌కూమార్ అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ..... మెట్టి గణపతిని పూజించి పర్యవరణాన్ని కాపాడుదామని, అలాగే ఏలాంటి ఘర్షణ వాతవరణంలేకుండా భక్తి శ్రద్ధలతో వేడుకలు నిర్వహించుకోవాలని, సూచించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నధానం




**తిరుమలగిరి సెప్టెంబర్ 15 మనం న్యూస్:** పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో లయన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నధానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మందడి పద్మారెడ్డి, సభ్యులు కందుకూరి లక్ష్ య్యయ్య, డా. సురేష్‌యాదవ్, యాదగిరి, నరేష్, తదితరులు పాల్గోన్నారు.

## మాల జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్నిక



**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 15 మనం న్యూస్:** తెలంగాణ మాల జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గండమల్ల మధును ఎంపిక చేశామని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోలి ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా మధుకు నియామక పత్రం అందించి మాట్లాడుతూ..... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందరికి అందేలా కృషి చేయాలని నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి పథకాలపట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. దళితులకు ఏదైనా సమస్య వస్తే వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు. అన్ని గ్రామాలకు విస్తరించే విధంగా సంఘాన్ని బలోపేతం చేయాలన్నారు. అదేవిధంగా అన్ని గ్రామ, మండల, జిల్లాల కమిటీలను పూర్తి చేయాలని పేర్కోన్నారు.

# పీవీ శ్యాంసుందర్రావు ఆధ్వర్యంలో మంత్రి కిషన్ రెడ్డికి ఘన స్వాగతం

**భువనగిరి, సెప్టెంబర్ 15 (మనం న్యూస్):** సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని ఛలో పరకాలను జయప్రదం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్రావు అన్నారు. శుక్రవారం కేంద్ర మంత్రివర్యులు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి భాగ్యనగర ఓయూ క్యాంపస్ నుంచి పరకాల వరకు భారీ బైక్ ర్యాలీగా యాదాద్రి భువనగిరి జిల్లా మీదుగా వెళుతున్న సందర్భంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పీవీ శ్యాంసుందర్రావు భువనగిరిలో ఘనంగా స్వాగతం పలికారు. భువనగిరి జిల్లా కేంద్రంలోని జగ్జీవన్ చౌరస్తాలో గల అమరవీరుల స్తూపం వద్ద మంత్రి కిషన్ రెడ్డి అమరవీరుల స్తూపానికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్రావు మంత్రిని శాలువాతో సత్కరించారు.తదుపరి ఆలేరు, జనగాం మీదుగా



మంత్రి పరకాలకు బైకు ర్యాలీగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్ రావు, చిక్క కృష్ణ, శ్రీనివాస్, చందా మహేందర్ గుప్తా, మాయ దశరథ, జనగామ నరసింహ చారి, రాజశేఖర్ రెడ్డి, నరేష్ నాయక్, కపిల్, రమేష్, లక్ష్మణ్, ఉషా కిరణ్ పాల్గొన్నారు.

## 12 వ రోజుకు చేరిన సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల రిలే దీక్షలు
### - సంఘీభావం తెలిపిన గెజిటెడ్ హెచ్ఎం ధర్మ నాయక్



**నల్గొండ- సెప్టెంబర్ 15 (మనం న్యూస్ ) :** సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల రిలే దీక్షలు శుక్రవారానికి 12 వ రోజుకు చేరుకున్నాయి. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు డి ధర్మ నాయక్ గారు దీక్షకు హాజరై వీరి న్యాయమైన డిమాండ్ లను గౌరవ ముఖ్యమంత్రి గారు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం మహిళ అధ్యక్షురాలు కేసాని లక్ష్మీ మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా సమగ్ర శిక్షాలో కాంట్రాక్టు పద్దతిలో ఉద్యోగులగా పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని,వెంటనే మినిమం టైం స్కేల్ అమలు చేయాలని,మహిళ ఉద్యోగినులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో 30%వెయిటేజీ కల్పించాలని,విది నిర్వహణలో మరణించిన,గాయపడిన కాంట్రాక్టు ఉద్యోగులకు 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు తిరందాసు సంతోష్ కుమార్,నాయకులు చౌడోజు శ్రీధర్,గన్నెబోయిన లింగయ్య,కొండ చంద్రశేఖర్,అంబర్ల సత్యనారాయణ ,దేవదాసు, చింతరెడ్డి వెంకటేశ్వర్లు,వెంకట క్రిష్ణా,దుబ్బ పరమేష్, విజయభాస్కర్,యాదగిరి, ప్రవీణ, విజయ్ం, సుజాత,దివ్య,ధనలక్ష్మి,జె నరేష్,జి క్రిష్ణా, తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షునిగా దేగల పాండు యాదవ్

**వలిగొండ, సెప్టెంబరు 15 (మనం న్యూస్):** అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడుగా వలిగొండ మండల పరిధిలోని కంచన పల్లి గ్రామానికి చెందిన దేగల పాండు యాదవ్ మరియు వెంకటాపురం గ్రామానికి చెందిన కొత్త రామచంద్రం యాదవ్, జిల్లా సాంస్కృతిక ప్రధాన కార్యదర్శిగా జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు చుక్కల సత్తయ్య యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్ లో చేతుల మీదుగా శుక్రవారంం నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



అఖిల భారత యాదవ మహాసభ కార్యక్రమాలను జిల్లాలోని మండలాల్లో యాదవ్ ల అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తామని అన్నారు. అనంతరం ఇటీవల వలిగొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమితులైన మర్రి వెంకటేష్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఆనంద్ యాదవ్, ముక్కెర్ల సతీష్ యాదవ్, మహేష్ యాదవ్, గొర్ల కాపరులు, జిల్లా మాజీ డైరెక్టర్ ఆవుల స్వామి యాదవ్, బండ నరేష్ యాదవ్, కృష్ణా యాదవ్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్య సమాజ్ చేస్తున్న సేవలు అభినందనీయం

### ప్రొఫెసర్ హరికిషన్ వేదాలంకర్

**నల్గొండ- సెప్టెంబర్ 15( మనం న్యూస్ ) :**

ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఆర్య ప్రతినిధి సభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ హరికిషన్ వేదాలంకర్ అన్నారు. స్థానిక ఆర్య సమాజ్ మందిరంలో గత నెల రోజులు గా నిర్వహిస్తున్న శ్రావణమాస చతుర్వేద మహాకృతువు పూర్ణాహుతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఆర్య సమాజ్ ద్వారా ప్రతినిత్యం చతుర్వేద మహాకృతువు కార్యక్రమాలు నిర్వహిస్తూ భగవంతుని సేవ, యజ్ఞం యొక్క ప్రాధాన్యత, వేదాల సారాంశాన్ని ప్రజలకు బోధించడం ఎంతో ఉపయోగకరమైన అన్నారు. యజ్ఞం చేయడం వల్ల వాతావరణంలో కాలుష్యం తొలగి సకాలంలో వర్షాలు తీరుస్తాయని, వేద విజ్ఞాన ప్రచారం వల్ల సమాజంలో జరుగుతున్న మూడ విశ్వాసాలు కుల భేదాలు మత భేదాలు నశించి భారతీయ సంస్కృతి అభివృద్ధి చెందుతుందని అన్నారు. శ్రావణ మాసం అంటే ఈ మాసంలో మంచి మాటలు వినడం ద్వారా అంతా మంచి జరుగుతుంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్య సంఘం ప్రతినిధులు విజయందర్, సుధాకర్ పండిత్ నరేంద్ర, ఆర్య సమాజ్ అధ్యక్షుడు బోయినపల్లి కృష్ణారెడ్డి కార్యదర్శి గోపాల్ రెడ్డి కోశాధికారి కోటయ్య,పండిత్ వేద మిత్ర,కంది సూర్యనారాయణ, రవీందర్ రావు , నరసింహాచారి శంకరయ్య సాయిబాబా లక్ష్మీనర్స్, సత్తయ్య శశిరేఖ, యాట జయప్రద, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు



## ఛలో తుక్కుగూడా కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయాలి: దండు నరేష్




**భువనగిరి, సెప్టెంబర్ 15 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో ఆటో కార్మికులతో కలిసి ఈ నెల 17న జరగబోయే రంగారెడ్డి జిల్లా తుక్కుగూడా రాజీవ్ ప్రాంగానం లో విజయభేరి సభను లక్షలాది మందితో కలిసి విజయవంతం చేయాలని ఐ న్ టి యు సి భువనగిరి అధ్యక్షులు దండు నరేష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ విజయబేరి సభకు ముఖ్య అతిధులుగా కొన్ని దశబ్దాలుగా పోరాటం చేసిన కల ప్రత్యేక తెలంగాణ, ఆ కోరికను నెరవేర్చిన తెలంగాణ తల్లీ సోనియా గాంధీ వీచేస్తున్న సందర్భంగా ఈ తెలంగాణ నాలుగున్నర కోట్ల ప్రజలు స్వాగతం పలికి తెలంగాణ ప్రసాదించినందుకు ఈ రాష్ట్రములో ఉన్న ప్రతి అమ్మలు, నాన్నలు, అన్నలు, అక్కలు, చేల్లేలు సభకు బయలుదేరి సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలని, యువకులు, ఉద్యోగులు, సబ్బండ జనులు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో అన్ని శాఖల ఉద్యోగులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని, బి ఆర్ స్ పార్టీ కుటుంబ సభ్యులు మాత్రమే అనుభవిస్తున్నారని, అలాగే కేంద్రంలో బి జె పి అన్ని సంస్థలను ప్రవేటికరణ చేసి కొంత మంది పెట్టుబడి దారుల చేతులో పెట్టి ఈ దేశాన్ని అబాసూ పాలు చేస్తునారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు తగిన బుద్ది చేప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలో తీసుకోని రావాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సుక్క స్వామి, కార్మికులు జంగిర్ ,సుధాకర్, శ్రీను, రాజు, హమీద్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవుల అవసరాలు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరచాలి: పిన్నింటి స్టాన్లీ



**భువనగిరి, సెప్టెంబర్ 15 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి స్టాన్లీ ఆధ్వర్యంలో క్రైస్తవుల అవసరాలు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పొందు పర్చాలని కోరుతూ టీపీసీసీ మైనారిటీ సెల్ చైర్మన్ మరియు మైనారిటీ డిక్లరేషన్ డ్రాఫ్ట్ కమిటీ సభ్యుడు షేక్ అబ్దుల్లాహ్ సోహైల్ కు గాంధీ భవన్ లో శుక్రవారం పిన్నింటి స్టాన్లీ మెమొరాండం అందజేయడం జరిగింది.

## బిజెపి నాయకులు కట్ట నాగిరెడ్డి భౌతికాయానికి నివాళులు



**మాడుగులపల్లి సెప్టెంబర్ 15 (మనం న్యూస్ ) :** మాడుగులపల్లి మండలంలోని ఇంధ్ఁగుల గ్రామం లో భారతీయ జనతా పార్టీ నాయకులు కట్ట నాగిరెడ్డి బ్రెయిన్ లో బ్లడ్ ఫ్లాట్ కావడంతో ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం చనిపోయిన విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కన్మంతా శ్రీదేవి రెడ్డి భౌతికయానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో గడ్డం వెంకట్ రెడ్డి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి,బొమ్మకంటి నరసింహ మండల పార్టీ అధ్యక్షులు, నాగరాజు సోషల్ మీడియా కన్వీనర్, బాలకృష్ణారెడ్డి,చెరువుపల్లి బూత్ అధ్యక్షులు వీరబోయిన సైదులు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మణాపురం భూనిర్వాసితులకు అండగా ఉంటాం

### పరిహారం, పునరావాసం కల్పిస్తాం
### సూర్యాపేట కలెక్టరేట్ లో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ని కలిసిన కిష్టరాయనపల్లి ప్రాజెక్టు లక్ష్మణాపురం భూనిర్వాసితులు
### నిర్వాసితులతో బేటీ అయిన మంత్రి
### నల్లగొండ కలెక్టర్ కులి లి, ఎమ్మెల్యే లతో మాట్లాడి పునరావాస చర్యలు చేపట్టాలని ఆదేశించిన మంత్రి



**నాంపల్లి :** నల్లగొండ జిల్లాలి లినాంపల్లిమండలం కిష్టరాయనపల్లి ప్రాజెక్టు కింద ముంపునకు గురైన భూ నిర్వాసితులకు పరిహారం, పునరావాసం కల్పించి అండగా ఉంటామని రాష్ట్ర విద్యుత్ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. కిష్టరాయనపల్లి ప్రాజెక్టు క్రింద భూములు కోల్పోయిన నాంపల్లి మండల లక్ష్మణాపురం గ్రామస్తులు నిన్న సాయంత్రం సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయం లోని మంత్రి జగదీష్ రెడ్డి ని కలిశారు.లి లిగ్రామస్తులతో భేటీ అయిన మంత్రి లక్ష్మణాపురం గ్రామస్తుల కోరిక మేరకు పునరావాస చర్యల చేపడుతామని అన్నారు. యుద్ధ ప్రాతిపదికన పునరావాస చర్యలు చేపట్టాలని నల్లగొండ కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి లతో నిర్వాసితుల ముందే ఫోన్ లో మాట్లాడి ఆదేశించారు. ప్రాజెక్ట్ ముంపు నకు గురైన తమకు రంగారెడ్డి జిల్లా సమీపం లో నివాస స్థలాలు కేటాయిస్తే రుణ పడి ఉంటామని నిర్వాసితులు మంత్రి జగదీష్ రెడ్డి కి విన్నవించగా మంత్రి సానుకూలంగా స్పందించారు. సిఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి భూ నిర్వాసితులకు పునరావాసం కల్పించే విధంగా కృషి చేస్తానని మంత్రి జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ భేటీ లో ప్రాజెక్ట్ నిర్వాసితుల తో పాటు నాంపల్లి రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదోడ్ల రవీందర్ రెడ్డి, ఏడుదోడ్ల ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్ళు మూసుకుపోయిన ప్రభుత్వం

### ఇకనైనా కళ్ళు తెరవాలని అఖిలపక్ష నాయకులు
### నాంపల్లి మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేసేదాకా ఈ నిరాహార దీక్ష ఆగదు అంటున్న ప్రతిపక్ష నాయకులు అఖిలపక్ష నాయకులు



**నాంపల్లి :** నాంపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు నాంపల్లి మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలని అఖిలపక్షాల రిలే నిరాహార దీక్ష మూడవరోజులిఅఖిలపక్ష నాయకులు పాల్గొని నాంపల్లి మండలాన్ని రెవిన్యూ డివిజన్ చేసేంతవరకు ఉద్యమం ఆగేది లేదని హెచ్చరించారు నాంపల్లి మండలాన్ని చండూరులో కలపకుండా కనీసం దేవరకొండ డివిజన్లోనైనా ఉంచాలని ఈ సందర్భంగా వాళ్లు కోరారు పాత తాలూకా కేంద్రమైన భౌతికంగా భౌగోళికంగా అని అర్హతలు ఉన్న నాంపల్లి మండలాన్ని చేయాలని ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు అదేవిధంగా నాంపల్లి పేద విద్యార్థులు చదువుకోవడానికి దూర ప్రాంతాలకు వెళ్లి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని తక్షణమే నాంపల్లిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని అదేవిధంగా రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు తక్షణమే బస్టాండు ఏర్పాటు చేసి టాయిలెట్స్ నిర్మించాలని ఈ సందర్భంగా వాళ్లు కోరారు లిఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, ఎంఆర్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుషిపాక నరసింహ”బీజేవైఎం కోశాధికారి పానుగంటి మహేష్, సిపిఐ మండల నాయకులు కానుగుల మహేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్, యూత్ అధ్యక్షులు పోలగోని శ్రీకాంత్, బీజేవైఎం ఉపాధ్యక్షులు మారేపాక శివకుమార్,బ్రాహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన గుత్తా అమిత్ రెడ్డి



**మునుగోడు సెప్టెంబర్15 (మనం న్యూస్) :** మండల కేంద్రంలోని కిష్టపురం గ్రామానికి చెందిన బోయ గోపాల్ (65) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గుత్తావెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశాడు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు గాలయ్య, నందిపాటి వంశి, జెట్టి గణేష్ ముదిరాజు, కట్కూర్ శంకర్, బోయ గణేష్, బోయ సురేష్, రమేష్, కృష్ణ, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన మునుగోడు నాయకులు



**మునుగోడు సెప్టెంబర్ 15(మనం న్యూస్) :** మునుగోడు మండలాన్ని రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని మున్సిపాలిటీ ఏర్పాటు చేయాలని శుక్రవారం రోజున మండల నాయకులు జెడ్పీటిసి నారాబోయిన స్వరూపరాణి-రవి ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జె. శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మునుగోడు మండలాన్ని చండూరు రెవిన్యూ డివిజన్ లో చేర్చవద్దని మునుగోడు మండలాన్ని నూతన రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని వంద పడకల ఆసుపత్రి, ఇంటర్ డిగ్రీ ప్రభుత్వ కళాశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ అనంత వీణా స్వామీ గౌడ్, తాటికొండ సైదులు, చెరుకు కృష్ణయ్య, బొజ్జ సుజాత శీను, బొల్గురి వెంకన్న, సురిగి చలపతి, గురిజ రామచంద్రం, జక్కల శ్రీను, పల్లెబోయిన యాదయ్య, జెట్టి గణేష్ ముదిరాజ్, బండారు మల్లేష్, ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, వనం యాదయ్య, మదాగోని నరేందర్ గౌడ్, నేరేటి మల్లేష్, బీసం విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి మండలంలో మెడికల్ క్యాంప్




**నాంపల్లి :** తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ విభాగము వారి ఆధ్వర్యంలో డాక్టర్ ఇందిరా ఆయుర్వేద వైద్యురాలు పెద్దాపురం, నాంపల్లి మండలం గారు ఈరోజు నాంపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ యందు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించడం అయినది. ఈ శిబిరంలో ప్రజలందరికీ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం అయినది. ఈ శిబిరం లో మోకాళ్ళ నొప్పులు ,కీళ్ల నొప్పులు, జీర్ణకోశ వ్యాధులు ,చర్మ రోగములకు, శ్వాసవ్యాదులకు, అర్షస్సు, మూత్రపిండాల్లో రాళ్లకు స్త్రీలకు సంబంధించిన వ్యాధులకు ఆయుర్వేదంలో మంచి మందులు కలవు వాటిని ప్రజలందరూ వినియోగించుకోవాలని డాక్టర్ ఇందిరా వివరించారు అందరికీ కరదీపికలు అందజేయడం అయినది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గాదెపాక వేలాద్రి గారు ,వంగూరి శివ, గాదెపాక యాదయ్య , గాదెపాక ప్రవీణ్ , గాదెపాక సురేందర్, ఎథుల్ల మహేష్, ఎదుల్ల చిన్న సైదులు,ఎదుళ్ళ వెంకట్,తేజ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## డీజేల ను అనుమతించకూడదని డిసిపి కి వినతి పత్రాన్ని అందజేత



**మోత్కూర్, సెప్టెంబర్ 15 మనం న్యూస్:** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో వినాయక నిమజ్జన సందర్భంగా డీజే లను సౌండ్ బాక్స్ లను నియంత్రించాలని ఎట్టి పరిస్థితుల్లో అనుమతించకూడదని శుక్రవారం బిజెపి మోత్కూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో జిల్లా డీసీపీ రాజేష్ చంద్రను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు నిమజ్జనం ఒకపండుగ వాతావరణంలో భక్తి భావంతో సన్నాయి బ్యాండ్ సప్పులతో భజనలతో ఒకేరోజు జరిగే విధంగా స్థానిక పోలీసులను ప్రోత్సహించాలని వినతి పత్రంలో కోరారు

## వ్యవస్థలో యువత పాత్ర ఎంతో కీలకమైనది:డాక్టర్ అంజి యాదవ్



**కోదాడ, సెప్టెంబర్ 15 మనం న్యూస్:** వ్యవస్థలో యువత పాత్ర ఎంతో కీలకమైనది యువత తలుసుకుంటే అసాధ్యమైనది ఏదీ ఉండదని తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మల్లెబోయన అంజి యాదవ్ అన్నారు. శుక్రవారం అంజి యాదవ్ నివాసంలో నియోజకవర్గ గణేష్ యూత్ మరియు యువజన సంఘాలతో సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డాక్టర్ అంజి యాదవ్ మాట్లాడుతూ నేటి సమాజంలో యువత పాత్ర ఎంతో కీలకమైనదని యువత తలుచుకుంటే అసాధ్యమైనది ఏదీ ఉండదని అన్నారు.యువత గణేష్ నవరాత్రి ఉత్సవాలలో చురుకుగా పాల్గొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ యూత్ మోతే,నేషనల్ స్టూడెంట్ ఆఫ్ ఇండియా సీతానగరం,టిటిడి యూత్ రంగాపురం,అంబేద్కర్ యూత్ దొరకుంట,శ్రీరామ్ యూత్ సర్వారం,అంబేద్కర్ యూత్ సీతానగర్,బిజేఆర్ యూత్ కె ఆర్ సి పురం,గణేష్ యూత్ నరసింహులగూడెం,బీసీ కాలనీ గణేష్ యూత్ చిలుకూరు,గణేష్ యూత్ డ్రైవర్ పేట బాలాజీ నగర్ తదితరులు పాల్గొన్నారు.

# క్వాలిటీ కంట్రోల్ సబ్ డివిజన్ ఆఫీస్ ఓపెన్..!



**మిర్యాలగూడ సెప్టెంబర్ 15 (మనం న్యూస్) :** మిర్యాలగూడ పట్టణంలోని ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో ఏర్పాటు చేసిన పంచాయితీ రాజ్ క్వాలిటీ కంట్రోల్ సబ్ డివిజన్ ఆఫీస్ ను శుక్రవారం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు రైతు ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, ఎంపీపీ నూకల సరళ హనుమంత రెడ్డితో కలిసి ప్రారంభించారు. అదే విధంగా వేములపల్లి మండలం కామేపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల లీడర్లు, కార్యకర్తలు బీ ఆర్ ఎస్ లో చేరారు. వీరిని పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీ ఆర్ ఎస్ లోకి వస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం అవసరమైన ఆఫీస్ లతో పాటు పేద వర్గాలకు చేయూతను ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా డీసీఎం ఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, జెడ్పీటీసీ లలిత హతిరాం తదితరులున్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు



**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 15, (మనం న్యూస్ ):** అడవిదేవులపల్లి మండల కేంద్రానికి చెందిన అర్వల. కిష్టయ్య ఇటీవల అనారోగ్యం కారణంలతో మృతి చెందినారు .వారు నిరుపేద కుటుంబానికి చెందినవారు కాబట్టి ఉన్న పెద్ద దిక్కుకోల్పోవడం తో ఆర్థిక సమస్యలతో కుటుంబ సభ్యులు తీవ్ర మనోవేదనకు గురిఐ దిక్కుతోచని స్థితిలోఉన్నారు . విషయం తెలుసుకున్న బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కూరాకుల చిన రామయ్య శుక్రవారం నాడు మృతుని స్వగృహానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి నారు. వారి ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకొని చలించినారు. తక్షణమే వారి కుటుంబానికి ఆయన చేతుల మీదుగా 10000/- రూపాయలు ఆర్థిక సహాయం చేసినారు. వారి వెంట గంగుల వెంకటేశ్వర్లు,మరియు బిఆర్ఎస్ పార్టీ గ్రామ కార్యకర్తలు ఉన్నారు.

## జాతీయ గిరిజన మహాసభలకు ప్రతినిధిగా ఎంపికైన సపవాట్ పాపా నాయక్



**దామరచర్ల సెప్టెంబర్ 15 (మనం న్యూస్ ):** ఆదివాసి అధికార రాష్ట్రీయ మంచ్ అఖిల భారత గిరిజన నాలుగో మహాసభలు తమిళనాడు రాష్ట్రం నమ్మక్కల్ జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 18 వ తేదీ నుంచి 21వ తేదీ వరకు జరుగుతున్నాయని ఈ జాతీయ గిరిజన మహాసభలకు తెలంగాణ గిరిజన సంఘం నల్లగొండ జిల్లా గౌరవ అధ్యక్షుడు సపావట్ పాపా నాయక్ ప్రతినిధిగా ఎంపిక చేసిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో అనేక గిరిజన ప్రజలు రైతాంగ ఉద్యమాలకు ముఖ్యపాత్ర వహించారు గిరిజనుల పోడు భూములకు హక్కులు కల్పించాలని పట్టాలు ఇవ్వాలని జరిగిన పోరాటాలలో పాల్గొన్నారని అన్నారు గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ సాధనలో కీలక పాత్ర పోషించారు ఎస్టీ కార్పొరేషన్ లోన్ ప్రతి సంవత్సరం ఇవ్వాలని గ్రామ గ్రామాన నిరసన కార్యక్రమాలు నిర్వహించారు నల్లగొండ జిల్లాలో ఐటిడిఏ ఏర్పాటు సాధనకు కృషి చేస్తున్నారు దేశ నలుమూలాల నుంచి గిరిజన ప్రముఖులు ఉద్యమకారులు తమిళనాడు రాష్ట్రంలో చర్చించి భవిష్యత్ ఉద్యమాలు నిర్మాణం చేస్తామన్నారు దేశంలో గిరిజన తెగల ఐక్యత కోసం రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షణకు భవిష్యత్తు పోరాటాలు ఈ మహాసభలో చర్చించి దేశవ్యాప్తంగా గిరిజన హక్కులు ఉద్యమం నిర్మిస్తామని ఆయన తెలిపారు జాతీయ మహాసభలకు ప్రతినిధులకు ఎంపికైన సందర్భంగా వివిధ ప్రజాసంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు అభినందనలు తెలియజేశారు.

## నూతన కార్యాలయం ప్రారంభము



**దామరచర్ల సెప్టెంబర్ 15 (మనం న్యూస్ ) :** దామరచర్ల మండలం ఎం.పీ.డీ.ఓ కార్యాలయ ఆవరణలో పంచాయతీరాజ్ సబ్ డివిజన్ నూతన కార్యాలయాలను ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు గారు ఈరోజు ప్రారంభించారు......అంతకుముందు "ఇంజినీర్స్ డే" ను పురస్కరించుకొని ఎం.పీ.డీ.ఓ కార్యాలయం నందు భారతరత్న సర్.శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి చిత్రపటానికి పూలు వేసి నివాళ్ళు అర్పించారు.....ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహ రెడ్డి గారు, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ జిల్లా %ణజమీ% వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, %ఖ్రజ% అంగోతు లలిత హతిరాం, కుర్ర సేవ్యా నాయక్, ఎం.పి.పి నూకల సరళ హనుమంత్ రెడ్డి, నందిని రవితేజ, ధనవత్ బాలాజీ నాయక్, మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బైరం బుచ్చయ్య, వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు మోసిన్ అలీ, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ చైర్మన్ చిట్టిబాబు, వైస్ ఎం.పి.పిలు, మార్కెట్ కమిటి డైరెక్టర్లు, మిర్యాలగూడ మండల రైతు బంధుసమితి అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోగవెల్లి వెంకటరమణ చౌదరి(బాబ్జి), ఆయాగ్రామాల సర్పంచులు, ఎం.పీ.టీ.సీలు, ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, ఎం.పీ.డీ.ఓలు, పంచాయత్ రాజ్ డి.ఈ వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మోత్కూర్ మున్సిపాలిటీకి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ రాక

**మనం మోత్కూర్ :** నేడు మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ విచ్చేస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ తీపి రెడ్డి సావిత్రి మేఘరెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే, స్థానిక హై స్కూల్ వెనుక గల అంబేద్కర్ నగర్ కాలనీ లో కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొంటారని తెలిపారుకావున మున్సిపాలిటీ పరిధిలోని ప్రజాప్రతినిధులు,వార్డుఅధ్యక్ష,కార్యదర్శులు, నాయకులు, మహిళ,విద్యార్థి, యువజన విభాగల నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మహిషాసుర మర్దిని అమ్మ వారికి లలితా సహస్రనామాలతో ప్రత్యేక పూజలు



**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 15, (మనం న్యూస్ ):** అడవిదేవులపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మహిషాసుర మర్దిని దేవాలయంలో శుక్రవారం నాడు అమ్మవారికి లలితా సహస్రనామాలతో ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ అర్చకులు వెల్లటూరి రామ్మోహన్ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి లలితా సహస్రనామాలతో శ్రీ చక్రానికి పూజలు ఘనంగా నిర్వహించినారు .ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని అమ్మ వారిని దర్శించుకొన్నారు.ప్రత్యేక పూజలు అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించినారు.



## కొండగడప అంగన్వాడి కేంద్రంలో పోషకాహార వారోత్సవాలు



**మోత్కూర్ :** పోషకాహార వారోత్సవాల్లో భాగంగా మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని కొండగడప అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పోషకాహార కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేశారు ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ మంగ, కౌన్సిలర్ ఎర్రబెల్లి మల్లమ్మ పాల్గొని మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పోషకాహారం తీసుకోవాలని పాలు గుడ్లు ఆకుకూరలు పండ్లు తీసుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని కోరారు కార్యక్రమంలో హెల్త్ స్టాఫ్ వెంకన్న కె అలివేలు మంగ రేణుక గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితికి పోచంపల్లి రమణారావు రాజీనామా



**నల్గొండ- సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితికి రాజీనామా చేస్తున్నట్లు శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి గౌరవ అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ నేతృత్వంలో ఎన్ని రోజులు పని చేసిన తనకు ఆయన పూర్తి సహాయ సహకారాలు అందించారని ఈ సందర్భంగా ఆయనకు తన కృతజ్ఞతలు తెలియజేస్తూ, తన వ్యక్తిగత కారణాలవల్ల పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు తన పదవికి రాజీనామా చేయడంతో అనుచర గణం కూడా రాజీనామా చేయనున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా తన భవిష్యత్తు ప్రణాళికను త్వరలో ప్రకటిస్తానని పోచంపల్లి రమణారావు తెలిపారు.

## కాంగ్రెస్ పట్టణ మహిళ అధ్యక్షురాలు గా అన్నెపు పద్మ



**మనం మోత్కూర్ :** జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ శుక్రవారం మోత్కూర్ పట్టణ మహిళా అధ్యక్షురాలుగా అన్నెపు పద్మను నియమించారు అనంతరం నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు అన్నెపు పద్మ మాట్లాడుతూ నా నియమనికి సహకరించిన మాజీ మంత్రి వర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి,భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావు ,జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ,మోత్కూర్ మండల అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారుఈకార్యక్రమంలో అన్నెపు ఎల్లమ్మ,ఎలాకాని సైదమ్మ తదితరులు ఉన్నారు.

## ఈ నెల 17 జరిగే కాంగ్రెస్ పార్టీ విజయబేరీ సభను విజయవంతం చేయాలి: బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశ్వర్లు

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 15(మనం న్యూస్):** మండల పట్టణ కాంగ్రెస్ అధ్వర్యంలో పాక మల్లేష్ గారి అధ్యక్షతన విజయభేరి సభ సన్నాహక సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పంజాల రామాంజనేయులు గౌడ్ గారు మాట్లాడుతూ తుక్కు గూడా లో నిర్వహించే విజయభేరీ సభకు అఖిల భారత కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కర్గే రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాజీ ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర కు సంబంధించిన ముఖ్య నాయకులందరూ ఈ కార్యక్రమానికి హాజరవుతారని సోనియా గాంధీ గారు తెలంగాణ ప్రజలకు ఐదు గ్యారంటీలను ప్రకటించబోతున్నారు వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆ గ్యారెంటీలను అమలు పరుస్తామని ఆమె ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్నారు కాబట్టి సుమారు 25 వేల మందిని తరలించే విధంగా చర్యలు చేపడుతున్నామని సుమారు 5000 మంది కార్యకర్తలు ప్రజలు హాజరు కావాల్సిందిగా కోరారు ఈసారి భువనగిరి లో కాంగ్రెస్ పార్టీ జండా ఎగరడం కాయం అని ఆయన తెలియజేశారు ఈ సమావేశం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశ్వర్లు గారు బి ఎల్ ఏ లలు వారు చేయాల్సిన పని గురించి రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ ఓటర్లను ఎలా సమైక్యం చేయాలో అని వివరించినారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్ గారు కిసాన్ సెల్ అధ్యక్షులు మర్రి నర్సింహా రెడ్డి గారు ఆర్ .జి .పి.ఆర్ .యస్ అధ్యక్షులు గునిగంటి రమేష్ గౌడ్ సింగిల్ విండో వైస్ చైర్మన్ సామమోహన్ రెడ్డి గారు ,మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మెరుగు శశికళ, రాఘవరెడ్డి, పడల సతీష్ చిలుక బుచ్చయ్య , బొడిగే శంకరయ్య, చిన్నలచ్చి లింగస్వామి కడవెరు వెంకటేశ్ రావుల జంగయ్య ,గుండు ఉప్పలయ్య కుక్క కుమార్ గునిగంటి వెంకటేశ్, చెరుకు నవీన్ , బిట్ల గణేశ్ కూరపాటి బాబు,జోగు శ్రీనివాస్,రుద్ర చందు,జినుకల కుమార్,జినుకాల జయసూర్య సందీప్ పాల్గొన్నారు



## ప్రశాంతంగా జరిగిన టెట్ పరీక్ష



**భువనగిరి, సెప్టెంబర్ 15 (మనం న్యూస్):** ఉపాధ్యాయ అర్హత టెట్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు భువనగిరి పట్టణంలోని న్యూ డైమెన్షన్స్ స్కూల్, సెయింట్ ఎలిజిబెత్ పాఠశాల పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించి పరీక్షల ఏర్పాట్లను పరిశీలించారు. పేపర్ 1కు సంబంధించి 2976 విద్యార్థులకు గాను 2385 మంది (80.14%) హాజరైనారని, పేపర్ 2 సంబంధించి 2822 విద్యార్థులకు గాను 2557 మంది (90.61%) హాజరైనారని, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని తెలిపారు.

## ఐదవ రోజు కొనసాగిన అంగన్వాడీల సమ్మె



**చండూరు- సెప్టెంబర్ 15( మనం న్యూస్ ) :** చండూరు మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు ఐదవ రోజు అంగన్వాడీల సమ్మె కొనసాగింది. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ.... అంగన్వాడీల సమస్యలు పరిష్కరించి గౌరవ వేతనం 26 వేల రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం గుర్రం లలిత జ్ఞాపకార్థం ఆమె కూతురు అవ్వారి నాగమణి అంగన్వాడీ టీచర్లకు పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేశారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయి

### - దేవరకొండ శాసన సభ్యులు, రమావత్ రవీంద్ర కుమార్

**చింతపల్లి సెప్టెంబర్ 15(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడంతోపాటు వారి నైపుణ్యాన్ని వెలికితీయాలనే ప్రభుత్వం క్రీడలను నిర్వహించడం జరుగుతుందని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామంలో నిర్వహిస్తున్న క్రీడలను ప్రారంభించి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు .ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.....క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తున్నాయని అన్నారు. శారీరక శ్రమతో కూడిన క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తున్నాయని అన్నారు.సీఎం కేసీఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో దూసుకుపోతుంది అన్నారు. అన్ని రకాల క్రీడలను అనుకూలంగా పనిచేసే క్రీడాలకు క్రీడా రంగానికి కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. క్రీడాకారులు మంచిగా ఆడి జాతీయ స్థాయిలో విజయం సాధించడానికి దేశానికి మన తెలంగాణ రాష్ట్రానికి సీఎం కేసీఆర్ గారికి మంచి పేరు తేవాలని కోరారు. క్రీడాకారులకు నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేసింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు సదుపాయాలు కల్పించి వారి నైపుణ్య ప్రదర్శించే అవకాశం కల్పించింది అన్నారు. భవాని పవన్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,%ఐచీ% రెడ్డి, సర్పంచ్ల పోరం అధ్యక్షులు గున్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్య సాగర్ రావు,స్థానిక సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్,ప్రదాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్ రావు, ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, బిసి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్, మైనారిటీ అధ్యక్షులు చాంద్ పాషా, బిఆర్ఎస్ నాయకులు కుంభం శ్రీశైలం గౌడ్, రాటకొండ నరేంద్ర ప్రసాద్,దండేటికార్ ప్రసాద్, యసాని రాజవర్ధన్ రెడ్డి,బాదేపల్లి పులిరాజ్,ఈరటి మల్లేష్, చింతకుంట్ల విజయ్, వాంకుడావత్ బాల్ సింగ్,రవీందర్ గౌడ్,సిమర్ల కృష్ణ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.



## భావితరాలకు ఆదర్శనీయం మోక్షగుండం విశ్వేశ్వరయ్య



**నల్గొండ -సెప్టెంబర్ 15( మనం న్యూస్ ) :**

భావితరాలకు ఆదర్శనీయం మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని ఆర్డబ్ల్యూఎస్ సూపరింటెండెంట్ కే సురేష్ అన్నారు. శుక్రవారం మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా నిర్వహించిన ఇంజనీర్స్ డే సందర్భంగా విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించి అనంతరం మాట్లాడారు. హైదరాబాద్ వరద రక్షణ వ్యవస్థ రూపకల్పన చేసిన మహానుభావుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని దేశ అభివృద్ధిలో ఇంజనీర్ల సహకారాన్ని గుర్తించడానికి ప్రతి సెప్టెంబర్ 15న జాతీయ ఇంజనీర్స్ దినోత్సవం జరుపుతున్నమని అన్నారు. నీటిని వృధా కానీయకుండా అరికట్టేందుకు, నూతన చర్యలు చేపట్టి వర్షపు నీటిని ప్రాజెక్టుల ద్వారా నిలుపుదల చేయడం ప్రవహించే నీటిని ఆనకట్టల కట్టించి తన ప్రతిభను చాటుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ఇంజనీర్లు ముజీబ్, వంశీకృష్ణ యాదయ్య. డీఈలు జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు మధు, లీలావతి నరసింహ అల్తాఫ్ శ్రీనివాస్, ఏఈలు సిబ్బంది పాల్గొన్నారు.

## కూసుకుంట్ల తోనే మునుగోడు అభివృద్ధి

### - ఎంపీటీసీల పోరం అధ్యక్షుడు గొరిగే సత్తయ్య



**చండూరు- సెప్టెంబర్ 15 (మనం న్యూస్ ) :** గట్టుప్పల మండలం తేరటుపల్లి గ్రామంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎంపీటీసీల పోరం మండల అధ్యక్షుడు గోరిగే సత్తయ్య మాట్లాడుతూ మా తేరేటిపల్లి ఎంపీటీసీ పరిధిలోనే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాత జరిగిన అభివృద్ధి మా ఎంపీటీసీ పరిధిలోని తేరటు పల్లి గ్రామంలో 30 లక్షల సిసి రోడ్లు మరియు వెల్మకన్నకు మట్టి రోడ్డు తేరటు పల్లి నామపురం రోడ్డు కమ్మ గూడెం చేరుగూడెం లలో గ్రామపంచాయతీ భవనాలు కు 40 లక్షలు మరియు సిసి రోడ్లకు 60 లక్షలు కమ్మ గూడెం చేరుగూడెం రోడ్డు చేరుగూడెం మద్దివారిగూడెం బ్రిడ్జి ఈ పనులన్నీ పూర్తి అయినవి మరెన్నో పనులకు శంకుస్థాపనలు చేసినారు కావున మన గ్రామాలతో పాటు మునుగోడు నియోజకవర్గ మొత్తం అభివృద్ధి చెందాలంటే మరొక్కసారి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అయిన మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే శివన్న గూడెం కిష్టాంపల్లి ప్రాజెక్టులు త్వరగా పూర్తి అవుతాయని తెలిపారు అలాగే రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ మూడవసారి గెలిసి హ్యాట్రిక్ సాధిస్తారని తెలిపారు ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ సింగం వెంకటేశ్వర్లు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మండలి కృష్ణ సాపిడి ఉపేందర్ బుట్ట సుప్రీం మండలి మహేష్ తదితరులు పాల్గొన్నారు